మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

తండాల్లో అభివృద్ధికి కృషి చేయండి

-గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శికి వినతి

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 18, ప్రభాతవార్త: గిరిజనుల సంక్షేమం, తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటి జిల్లా మాజీ సభ్యులు రవీందర్ నాయక్, నారాయణఖేడ్ మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయిలు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ శరత్‌కు సోమవారం హైద్రాబాద్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్, లక్ష్మీబాయిలు మాట్లాడుతూ జిల్లాలోని అనేక తండాల్లో కనీస సౌకర్యాలైన రోడ్లు చెడిపోయి నడిచేందుకు వీలులేకుండా ఉన్నాయని, రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. రోడ్డు లేని తండాకు కొత్తగా రోడ్లు నిర్మించాలన్నారు. తండాల్లో మౌలక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు ప్రతి గిరిజనుడికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి, తండాల్లో విద్యాభివృద్ధికి కృషి సల్పాలన్నారు. సమస్యలు విన్న కార్యదర్శి డాక్టర్ శరత్ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు వారు వివరించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

వెల్దుర్తి, నవంబరు 18 ప్రభాతవార్త: షార్ట్‌సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండల పరిధిలోని చర్లపల్లి తండాలో సోమవారం ఉదయం జరిగింది. చర్లపల్లి తండాకు చెందిన కేతావత్ గోపాల్‌కు చెందిన నివాసం గుడిసె ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఆ సమయంలో గుడిసెలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. కానీ రూ. 20 నగదు, దుస్తులు, వంట సామాగ్రి, బియ్యం, నిత్యావసర సరుకులు కాలిపోయాయి. అలాగే సేవాలాల్ మహారాజ్ ఆలయానికి సంబంధించి రూ. 30 వేలతో తెచ్చిన సామాగ్రి గోపాల్ గుడిసెలో ఉండటంతో అదీ కాలిపోయింది

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత నిస్తూ సత్వరమే పరిష్కారమార్గం చూపాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల పాటు నిర్వహించిన టిజిపిఎస్‌సి గ్రూప్-3 పరీక్షలు జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. నిమిషం నిబంధనతో అభ్యర్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. అభ్యర్థులను తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. జిల్లా కేంద్రంలో 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా రెండో రోజు ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు మూడో పేపర్‌కు 13,408 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 7,349 మంది రాయగా 6095 మంది హాజరు కాలేదు.

పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సందర్శించారు. బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరనగర్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రతి కుటుంబం సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

సర్వేలోభాగంగా కుటుంబ వివరాలు తెలపుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 18 ప్రభాతవార్త: సర్వేలో ప్రతి కుటుంబం సమగ్ర సమాచారాన్ని సేకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ పట్టణం 1వ వార్డులోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది. సమగ్ర కుటుంబ సర్వేకు సం బంధించి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని, నిన్నటి వరకు 62.93 శాతం సమగ్ర కుటుంబ సర్వే నమోదయిందని, 1,37,673 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామని, ఎటు వంటి పొరపాట్లు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమాచా రాన్ని సేకరించిన సమాచార ఫారంలను గోప్యంగా ఉంచాలని సిబ్బం దికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న నాలుగు ఆసుపత్రులను సీజ్ చేసిన వైద్యాధికారులు

సిద్దిపేట రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న నాలుగు ఆసుపత్రులను సీజ్‌చేసినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.పల్వన్‌కుమార్ తెలిపారు. సోమ వారం జిల్లా వైద్యాధికారులు అనంద్, శ్రీనివాస్, శ్రీకళ, అరుణ్‌కుమార్ తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న నిరా మయ, బజరంగ్ పాలి క్లినిక్, మారుతి పాలి క్లినిక్‌చ గురుసాయి కంటి ఆసుపత్రిలను వైద్యాధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు నడిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వైద్యాధికారి తెలిపారు.

అసుపత్రిని సీజ్ చేస్తున్న వైద్యాధికారులు

నేటికి 70 శాతం సమగ్ర కుటుంబ సర్వే పూర్తి

◆ సర్వేకు ప్రజలు సంపూర్ణ సహకారం ◆ వారంలో లక్ష్యం సాధించి తీరుతాం ◆ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

కౌడిపల్లి, నవంబరు 19, ప్రభాతవార్త:

సమగ్ర కుటుంబ సర్వే నేటికి జిల్లా వ్యాప్తంగా 70 శాతం పూర్తి చేసినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. సోమవారం కౌడిపల్లిలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఆయన ఆకస్మికంగా విచ్చేసి పరిశీలించారు. ఆయన స్వయంగా సర్వే వివరాలను సర్వే సేకరణ పత్రంలో కుటుంబీకులను అడిగి తెలుసుకొని నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సోమవారం నాటికి 62 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. సర్వేకు వెళ్లిన ఎన్యూమరేటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, ప్రజలు పూర్తి సహకారం అందించడం అభినందనీయం అన్నారు. జిల్లాలో 2.26 లక్షల కుటుంబాలు ఉండగా సోమవారం నాటికి 1.50 లక్షల కుటంబాల సమగ్ర సర్వే పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఈ సర్వే ఈ నెల 9వ తేదీన ప్రారంభించడం జరిగిందని మరో వారంలో జిల్లా లక్ష్యం పూర్తి చేసి తీరుతామని ఆయన ధీమ వ్యక్తం చేశారు. ఎన్యూమరేటర్లకు సర్వే సేకరించడంలో సమయం ఎక్కువైన సరే కాని జాగ్రత్తగా తప్పులు లేకుండా సమర్థవంతంగా సర్వే వివరాలను సేకరించాలని ఆయన అధికారులకు సూచించారు. కొందరు

సమగ్ర కుటుంబ సర్వేను వరశీలించి సర్వే నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఉద్దేశపూర్వకంగా సర్వేపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నందున ఎవరూ ఎలాంటి అపోహాలకు గురి కావద్దని ఈ సర్వే ఆధారాంగా వచ్చే రోజుల్లో ప్రభుత్వం మరికొంత మెరుగైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిడానికి వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు. సర్వే వివరాలను ఎవరూ బయటపెట్టకుండా గోప్యంగా ఉంచడంతోపాటు సర్వే నమోదు పత్రాల వివరాలను పూర్తి చేసిన తర్వాత డేటా ఎంట్రీ చేసి కంప్యూటర్‌లో కుటుంబాల పూర్తి వివరాలను పొందుపర్చి భద్రపర్చడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిఓ కరీముల్ల, ఆర్ఐ శ్రీహరి, ఎపిఎం పుణ్యదాసు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కౌడిపల్లి కారోబార్ యేల్లం, ఎన్యూమరేటర్లు, కుటుంబ యజయాన్లు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 18, ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 42 ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు సమస్యలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తోపాటు డిఆర్ఓలకు విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుని అలంకరణలో దీపారాధాన

కొమురవెల్లి, నవంబరు 18, ప్రభాతవార్త : శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా సోమవారం వినాయకుని అలంకరణలో దీపారాధాన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపాఠశాల విద్యార్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని అలంకరణలో దీపారాధన నిర్వహించిన దృశ్యం



లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుంటున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

ఆధ్యాత్మిక చింతనతో గడపాలి

-శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి దామోదర్

అల్లాదుర్గం, నవంబరు 18 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో రోజులు గడుపుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా అన్నారు. సోమవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఆలయాన్ని మంత్రి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా మంత్రి పూజలు నిర్వహించారు. అర్చకులు మంత్రి దామోదర్ రాజనర్సింహాకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఆలయం వద్దకు చేరుకున్న ప్రజలతో మంత్రి పలు విషయాలపై చర్చించి సమస్యలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, సిఐ రేణుక ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు బలరాం అంజాగౌడ్, రాజాగౌడ్, సత్యనారాయణ, నరసింహారెడ్డి, బాలకిషన్, సదానందం, శ్రీనివాస్, బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలి

సంగారెడ్డి ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి బ్యూరో నవంబరు 18,ప్రభాతవార్త:

ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు వినియోగించాలని, మరుగుదొడ్ల వినియోగంమహిళల ఆత్మగౌరవానికి ప్రతీకఅని ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం 2024 సందర్భంగా మరుగుదొడ్డి మన ఆత్మ గౌరవం అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మరుగుదొడ్డి మన ఆత్మగౌరవం అనే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈనెల 19 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా మార్చడానికి అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో పాఠశాలల్లో ఇతర విద్యా సంస్థల్లో మహిళా స్వయం సహాయక సంఘాలతో అవగాహన సదస్సులు నిర్వహించి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి

సదస్సులో పాల్గొన్న ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్

వారికి నూతన మరుగుదొడ్లు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామంలో చేసుకోవాలన్నారు. గ్రామాలు పట్టణాలలో ప్రజా శౌచాలయాలు అవసరమైన చోట నూతనంగా నిర్మించాలన్నారు. ఆయా గ్రామాలు పట్టణాలలోని ప్రజా శౌచాలయాలు, సామూహిక మరుగుదొడ్లను సుందరీకరించాలని, సుందరీకరించిన వాటికి జిల్లా, మండలస్థాయిలో బహుమతులు అందజేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డిఓ జ్యోతి, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతల పర్వం

* వందనపురి కాలనీలో రోడ్డుని ఆక్రమించి నిర్మిస్తున్న ఇంటిని కూల్చివేత * అమీన్‌పూర్ వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న హైడ్రా

అమీన్‌పూర్, నవంబరు 18 ప్రభాతవార్త:

హైడ్రా కూల్చివేతల పర్వం కొనసాగుతూనే ఉంది. కొద్దిరోజులుగా ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో ఎలాంటి కూల్చివేతల చేపట్టలేదు. ఇప్పటికే అమీన్‌పూర్‌లో అక్రమ కట్టడాలను కూల్చి వేయడం జరిగింది. తాజాగా అమీన్‌పూర్‌లో మరోమారు హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. సోమవారం తెల్లవారుజామున మున్సిపల్ పరిధిలోని వందనపురి కాలనీలోని 848 సర్వే నంబర్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న ఇంటిని హైడ్రా అధికారులు జెసిబి సహాయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తుమధ్య నేలమట్టం చేశారు. సర్వే నంబర్ 848లో రోడ్డును ఆక్రమించి ఒక వ్యక్తి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టడంతో కాలనీ సొసైటీ ప్రతినిధులు అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో సొసైటీ ప్రతినిధులు కోర్టును ఆశ్రయించారు. ఇటీవల సొసైటీ ప్రతినిధులు సమస్యను హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి

ఇంటిని జేసీబీతో కూల్చివేస్తున్న దృశ్యం

తీసుకెళ్లారు. గత వారం హైడ్రా బృందం పర్యటించి అక్రమ కట్టడంగా గుర్తించి కూల్చి వేయడం జరిగింది.

రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఇంటి నిర్మాణాన్ని కూల్చి వేయడంతో కాలనీ సొసైటీ సభ్యుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది. హైడ్రా తరచూ కూల్చివేతలు చేపట్టడంతో ప్రజలు అమీన్ పూర్‌లో ఎప్పుడు కూల్చివేతలు జరుగుతాయో తెలియక ఇంటి యజమానులు కంటి మీద కునుకు లేకుండా భయభ్రాంతులతో జీవితం గడుపుతున్నారు.

ఆరోగ్య కేంద్రంలో మందులను పరిశీలిస్తున్న శ్రీరామ్

కొల్చారం వైద్య సిబ్బంది సేవలు భేష్

-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శ్రీరామ్

కొల్చారం, నవంబరు 18 ప్రభాతవార్త: కొల్చారం వైద్య సిబ్బంది పని తీరు భేష్ అని, ఇలాగే వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తేవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆరోగ్యకేంద్రంలో ఉన్న అన్నిరూములను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా సిబ్బందికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఇచ్చే సర్వీస్ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ విధంగానే రోజు మీ విధులు నిర్వహించుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్‌నాయక్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ హర్ష, మదన్ మోహన్ ఎంపీహెచ్‌ఈవో, ఏసుమని పిహెచ్‌ఎస్, మార్తా సూపర్‌వైజర్, ఫార్మసిస్ట్ సరిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది ఉన్నారు.

ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలిగా శ్రీదేవి

హుస్నాబాద్ టౌన్, నవంబరు 18, ప్రభాతవార్త : ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షురాలిగా హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీదేవిని నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయభాస్కర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కరీంనగర్‌లో జరిగిన సంఘం సమావేశంలో వారికి నియామకపత్రాన్ని అందచేశారు. నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన శ్రీదేవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీ సంఘాల సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

రైతులు పట్టు సాగుపై దృష్టి సారించాలి

అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ జిల్లా అధికారి ఇంద్రసేనారెడ్డి

పట్టుసాగు పంటను పరిశీలిస్తున్న దృశ్యం

అక్కన్నపేట, నవంబరు 18, ప్రభాతవార్త : పట్టు సాగు వలన రైతులు లాభాల బాట పట్టొచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ జిల్లా అధికారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. సోమవారం అక్కన్నపేటమండలం కుందనవానిపల్లి గ్రామ రైతులు రంగారెడ్డి జిల్లా కాలకొండ మండలం గోరంతకుంట తండాకు తీసుకెళ్లి పట్టు సాగు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ పంటలు మానుకొని పట్టు సాగు చేస్తే రైతులు లాభపడతారని తెలిపారు. పట్టు సాగుకు నాలుగు లక్షల 50 వేల ఖర్చు అయితే బీసీఓసీలకు 50 శాతం సబ్సిడి అందిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 65 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. రైతులు పట్టుసాగుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సెరికల్చర్ హుస్నాబాద్ డివిజన్ ఆఫీసర్ కెఆర్ శర్మ, రైతులు లింగంపల్లి సారయ్య, మాలోతు కొమురెల్లి, మాలోతు శ్రీనివాస్, భూక్యరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఎమ్మెల్యే సునీతారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఆశావర్కర్‌లు

నర్సాపూర్, నవంబరు 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆశవర్కర్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యేక్యాంపు కార్యాయంలో నర్సాపూర్ నియోజకవర్గ ఆశావర్కర్‌ల సంఘం సభ్యులు ఎమ్మెల్యే సునీతారెడ్డి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రూ. 18 వేల వేతనం, ఉద్యోగ భద్రత, ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టులకు సంబంధించి ఆశాలకు వెయిటేజ్ మార్కుల వర్తింపు, హెల్త్‌కార్డులు, ఎక్స్‌గ్రేషియా వంటి హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తు ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డిరి వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆశావర్కర్‌ల జిల్లా కార్యదర్శిబాసంపల్లి లత,కార్యదర్శి సంధ్యారాణి, కోశాధికారులు ఫర్జానాబేగం, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు పెంచేందుకే నైపుణ్య శిక్షణ : ప్రిన్సిపాల్

హుస్నాబాద్ రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త : విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకే కళాశాలలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి అన్నారు. సోమవారం రోజున సయనో హబ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతీ విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కెరియర్ గైడెంస్ ఇంచార్జీ కుమారస్వామి, అధ్యాపకులు సుధామాధురి, రాజ్యలక్ష్మి, బాలరాజు, చంద్ర మౌళి, చుక్క రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న యువకుడు

రూ.2 లక్షల నగదును ఎస్సై షాహిద్‌కు అందజేస్తున్న సతీష్ యాదవ్, కిషోర్ యాదవ్

తార్నాక, నవంబర్ 18 ప్రభాతవార్త: రోడ్డుపై దొరిగిన రూ.2లక్షలను ఓ యువకుడు పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. ఈ సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధి లోని లాలాపేట్‌లో జరిగింది. లాలాపేట్‌కు చెందిన సతీష్ యాదవ్ సోమవారం లాలాపేట్ అయ్యప్పగుడి వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్లుతున్నాడు. రోడ్డుపై అతనికి రూ.2లక్షలు కనిపించాయి. దీంతో ఆయన వెంటనే స్థానిక కాంగ్రెస్ నాయకుడు కిషోర్ యాదవ్‌కు ఈ విషాయాన్ని తెలియజేశాడు. దీంతో వారిద్దరు కలిసి లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్సై షాహిద్‌కు అప్పగించారు. వారిద్దరిని ఇన్స్పెక్టర్ కలమల రఘు బాబు, ఎస్సై షాహిద్ అభినందించారు.

ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తా : డిసి

అత్తాపూర్ నవంబరు18,ప్రభాతవార్త : ప్రజావాణి సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిసి రవి కుమార్ ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...ప్రజావాణిలో రెండు ఫీర్యాదులను స్వీకరించడం జరిగిం దని వాటిన్ని పరిష్కరిస్తామని తెలిపారు.సర్కిల్ పరిధిలోని ఎలాంటి సమస్యలను ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమగ్ర సర్వేపై సూపర్‌వైజర్‌లతో డిసి సమీక్ష

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న సమగ్ర కుటంబ సర్వేపై ఎస్ఈఈఈపిసి సూపర్‌వైజర్‌లతో డిసి రవి కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సమస్యలపై స్పష్టత ఇచ్చారు.ఉన్నతాధికారుల పర్యటనలో గుర్తించిన లోపాలను తెలియజేశారు.సర్వేను వేగవంతం చేయాలని ఎలాంటి లోటుపాటు లేకుండా చూడాలని తెలిపారు.

ఆర్భాటంగా ముగిసిన దంగల్

-టైటిల్ విజేతగా సుస్మిత్ పైల్వాన్

అత్తాపూర్ నవంబరు18,ప్రభాతవార్త : సర్దార్ వల్లబ్ బాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ మైదానం కేంద్రంగా ఆదివారం అట్టహాసంగా ముగిసాయి. ఈ ఆరవ కుస్తీ పోటీలలో టైటిల్ బహుమతిని సుస్మిత్ పహిల్వాన్ కైవసం చేసుకున్నారు. రెండవ. విజేతగాసాకేత్ పహెల్వాన్, మూడవ బహుమతి మహేందర్ విజేతలుగా నిలిచారు బాల కేసరి విజేతగా సాయి దర్శన్ యాదవ్, మూడవ బహుమతి గౌరవ్ గెలుపొందారు.కార్తీక ఉమెన్ కేసరి విజేతగా నిలిచారు.ఈ కుస్తీ పోటీల కమిటీ చైర్మన్ బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి నారగూడం మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొరిగే రాజు పైల్వాన్ అధ్యక్షతనమరియు కమిటీ సభ్యులు, విజయ్ రౌత్, గురు జరిగిన ఈ కార్యక్రమంలో యాదయ్య ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ అధ్యక్షలు,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, సంతోష్ పైల్వాన్,బోట్రాజ్ పైల్వాన్,అభిమన్యు పైల్వాన్, సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ ,ఆ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, నల్లింగ్ రమేష్, ఎస్.జయానంద్ రెడ్డి,భాస్కర్ గౌడ్, కొలన్ జైపాల్ రెడ్డి సత్యం అన్నా , అత్తాపూర్ సీఐ వెంకటరామిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

బస్తీలలో కార్పొరేటర్ పాదయాత్ర

మైలార్‌దేవ్‌పల్లి,నవంబరు 18 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సోమవారం అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని దుర్గానగర్, లక్ష్మీ గూడ,బృందావన్ కాలనీ ప్రాంతాలలో పర్యటించారు.స్థానిక బస్తీ వాసుల ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు.బస్తీలలో కొత్త సిసి రహదారులు,డ్రైనేజీ పైపు లైన్లు వేయనున్నామని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికే జనార్దన్,వాటర్ వర్క్స్ మేనేజర్ రేణుక, జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ బిజెపి నాయకులు, స్థానికులు జనార్దన్ రెడ్డి,మన్మోహన్ రెడ్డి,శ్రావణ్ కుమార్, హనుమంత్ రెడ్డి,ధన్‌రాజ్,సతీష్,రంజిత్‌లు పాల్గొన్నారు.

పోయిన సెల్‌ఫోన్లను సులభంగా సంపాధించుకునేదే సిఇఐఆర్ యాప్

-బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్

కుత్బుల్లాపూర్, నవంబరు 18 ప్రభాతవార్త : అనివర్య కారణాల వల్ల సెల్‌ఫోన్‌లు పోయినా దొంగిలించబడ్డా సిఇఐఆర్ యాప్‌ద్వారా త్వరలోనే పొందే అవకాశం వుందని బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ కె.సురేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం బాలానగర్ డిసిపి కార్యాలయంలో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 28 మంది సెల్‌ఫోన్ బాదితులను గుర్తించి వారికి వారివారి సెల్‌ఫోన్‌లను అందజేశారు. ఈసందర్భంగా బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ కె.సురేశ్ కుమార్ మాట్లాడుతూ సెల్‌ఫోన్లు పోయినా, దొంగిలించ బడ్డా కంగారు పడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు సిఇఐఆర్ యాప్‌ద్వారా ఫిర్యాదు చేస్తే ఫోన్ ఎక్కడ ఉన్న యాప్ ద్వారా కొత్త టెక్నాటజీ ద్వారా గుర్తించి పొందవచ్చునన్నారు. జీడిమెట్ల పోలీసులు ప్రత్యేకశ్రద్ధతో యాప్‌ద్వారా ఒక ప్రత్యేక కానిస్టేబుల్ కె.రవినాయక్‌ను నిమించి అందిన ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేసి సుమారు ఐదు లక్షల రూపాయల విలువగల 28 మెబాయిల్ ఫోన్లను రాబట్టి బాదితులకు అందజేసినట్లు తెలిపారు. ఈవిషయంలో ప్రత్యేకశ్రద్ధ కనవర్చి రికవరీ చేసిన రాజునాయక్‌ను డిసిపి సురేశ్‌కుమార్ అభినందించి సత్కరించారు. బాలానగర్ అడిషనల్ డిపిపి సత్యనారాయణ, డిటెక్టూ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ కనకయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తివంతంగా 'న్యాయవాదుల సహకార సంఘం' సేవలు

హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త

న్యాయవాదుల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధికి బాటలు వేస్తున్న న్యాయవాదుల సహకార సంఘం సేవలు స్ఫూర్తివంతంగా ఉన్నాయి. న్యాయవాదుల సంక్షేమమే ధ్యేయంగా న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం 1999 నవంబర్ 19వ తేదీన హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో 125 మంది సభ్యులతో ఆవిర్భావించింది. న్యాయవాదుల సహకార సంఘంలో నేడు 4924 మంది సభ్యులతో కొనసాగుతోంది. క్రమంగా తన శాఖలను నాంపల్లి క్రిమినల్ కోర్టు, సికింద్రాబాద్ సివిల్ కోర్టు, మనోరంజన్ స్పెషల్ కోర్టు, రంగారెడ్డి జిల్లా కోర్టు, మల్కాజ్గిరి కోర్టు, రాజేంద్రనగర్ కోర్టు, మనోరంజన్ ప్రత్యేక కోర్టు, హయత్ నగర్ కోర్టు, ఇబ్రహీంపట్నం కోర్టు, వికారాబాద్ కోర్టు, షాద్నగర్ కోర్టు, మేడ్చల్ కోర్టులకు విస్తరించి పోస్టల్ స్టాంపులు, నోటరీ స్టాంపులు, స్టేషనరీ, ఫిక్స్డ్ డిపాజిట్ల జారీ, జ్యూడిషియల్, నాన్ జ్యుడీషియల్, స్టాంప్ పేపర్లు విక్రయిస్తూ న్యాయవాదులకు, కక్షిదారులకు గత 25 సంవత్సరాలుగా ఉత్తమ సేవలను అందిస్తున్నది.న్యాయవాదుల సహకార సంఘం సభ్యులతో పాటు వారి కుటుంబంలోని ఒక వ్యక్తి ప్రతి సంవత్సరము 2.5 లక్షల రూపాయల ఉచిత మెడిక్లేమ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నది. సభ్యుడు మృతి చెందితే దహన సంస్కారాల కోసం వెంటనే 50వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేస్తుంది. సభ్యులది సహజ మరణం అయితే జీవిత బీమా ద్వారా 7 లక్షల రూపాయలు, ప్రమాదవశాత్తు మరణిస్తే 15 లక్షల రూపాయలను సభ్యుల తరఫున నామినీకి అందజేసున్నది. రోజూ కోర్టు కేసులతో ఒత్తిడికి గురవుతూ తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తున్న న్యాయవాదుల కోసం కోర్టు వద్ద వైద్య సహాయం అందించాలనే ఉద్దేశంతో సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు, సికింద్రాబాద్ కోర్టు, నాంపల్లి క్రిమినల్ కోర్టు,రంగారెడ్డి జిల్లా కోర్టులలో అడ్వకేట్ క్లినిక్ లను ఏర్పాటు చేసింది. ప్రతిరోజు అలోపతి, హోమియోపతి వైద్యులు అందుబాటులో ఉంటూ న్యాయవాదులు, న్యాయమూర్తులు, కక్షిదారులు, పోలీసులు, కోర్టు సిబ్బందికి ఉచిత వైద్య సేవలు అందిస్తూ న్యాయవాదుల సహకార సంఘం అందరి మన్ననలను పొందుతున్నది.

గౌరీశంకర్‌గౌడ్ సేవలు చిరస్మరణీయం

: కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు వివేకానంద

కుత్బుల్లాపూర్, నవంబరు18 ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాలకోసం పరితపించే బుడ్డా గౌరీశంకర్‌గౌడ్ మరణం తీరని లోటని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ గౌడ సంఘ అధ్యక్షులు బుడ్డా గౌరీశంకర్‌గౌడ్ ఆకాల మరణంతో ఆయన కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ కె.పి.వివేకానంద్ పరామర్శించారు. ఈసందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ సౌమ్యుడుగా, సేవాతత్పరుడుగా గౌరీశంకర్‌గౌడ్ స్థానికంగా మంచిగుర్తింపుతెచ్చుకున్నారని తెలిపారు. కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ తన డసోదరుడుగానే కాక ప్రతిఒక్కరి హృదయాలను దోచుకున్న వ్యక్తిగా గౌరీశంకర్‌గౌడ్‌కు గుర్తింపు ఉందన్నారు. సోమవారంచింతల్ చంద్రానగర్ కాలనీలోని ఆయన నివాసం నుండి కుత్బుల్లాపూర్ గ్రామసమీపంలో గల స్మశానవాటికకు భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య గౌరీశంకర్‌గౌడ్ అంత్యక్రియలు ముగిసాయి.

ఘనంగా అయ్యప్పమహాపడి పూజ

పడిపూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు పి.మమత సంతోషిగుప్త

బేగంబజార్,నవంబర్ 18ప్రభాతవార్త: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వాములు మాల దారణం చేసిన కృష్ణస్వామి,బాస్కర్‌స్వామి ఆశ్రమంలో అయ్యప్పస్వామి మహాపడి పూజను భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారుమహా అయ్యప్పమహాపడి పూజ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.సంతోష్‌గుప్త,మాజీ కార్పొరేటర్‌పి.మమతసంతోష్‌గుప్తలు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.అయ్యప్పస్వాములు స్వామి భక్తి గీతాలను ఆలపించారు.అనంతరం స్వాములతోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బేగంబజార్,నవంబర్ 18ప్రభాతవార్త: సుల్తాన్‌బజార్ 11 కెవి విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా మంగళవారం ఉదయం10గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు,బేగంబజార్ సిబిడి ఎ.డి.ఇ వెంకటేశ్వర్లు తెలిపారు. సుల్తాన్ బజార్,ప్రగతికళాశాల,హన్‌మాన్‌టేకిడి,తారకరామా 11కెవి విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా ఉదయం 10గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను శాలిమార్‌పంక్షన్‌హాల్,జాగృతి కళాశాల,రామ్‌కోఠి ఎక్స్‌రోడ్డు తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.కాగా 11కెవి రాంకోఠి పరిధిలో మధ్యాహ్నం 3గంటలనుంచిసాయంత్రం 5గంటల వరకు ఎసిపి కార్యాలయం,బాలాజీ దాబా, శ్యాం శ్రీబాగ్,కాచిగూడబిగ్‌బజార్,తారకరామాథియేటర్,మహాంకాళీదేవాలయం తదితర ప్రాంతాలు,11కెవి మహేశ్వరి, పరమేశ్వరి ఫీడర్లపరిధిలో మధ్యాహ్నం3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు వెంకటేశ్వర కాలని తదితరప్రాంతాలల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని బేగంబజార్ సిబిడి ఎ.డి.ఇ వెంకటేశ్వర్లు తెలిపారు.

శారదా కళాశాల ఫీడర్ పరిధిలో...

చార్మినార్,నవంబరు 18 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 19వ తేదీ మంగళవారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు శారదా కళాశాల ఫీడర్ పరిధిలో,12 నుంచి 2 గంటలు వరకు కేశవగిరి, పోలీస్ క్వార్టర్స్ ఫీడర్ల పరిధులలో,నీలమ్ సెంటర్ పరిధిలో 12 నంచి 1 గంట వరకు,జమాలబండ,అలియాబాద్ ఫీడర్ల పరిధులలో 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి అధికారులు తెలిపారు.కాజీపురఫీడర్ పరిధిలో 10.30 నుంచి 1 గంట వరకు,చందూలాల్ బారాదరి ఫీడర్ పరిధిలో 2 నుంచి 5వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయను న్నామని చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్ తెలియజేశారు.

11కేవీ సాయినగర్ ఫీడర్‌లో...

నిజాంపేట్, నవంబర్ 18, ప్రభాతవార్త: 11కేవీ సాయి నగర్ ఫీడర్‌లో నేడు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు సాయినగర్ కాలనీ, ఆర్‌జికె ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు.

ప్రశాంతి హిల్స్ సబ్‌స్టేషన్‌లో..

33/11 కేవీ ప్రశాంతి హిల్స్ సబ్‌స్టేషన్ నుండి 11 కేవీ బృందావన హిల్స్ ఫీడర్‌లో ఉదయం 11 గంటల నుండి 4.30 గంటల వరకు బృందావన హిల్ కాలనీ, గ్రీన్ ఫీల్డ్, రాజధాని స్కూల్, బండారి లేఅవుట్ రోడ్ నెంబర్ 10, 10ఏ, సిద్దప్ప బస్తీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని నిజాంపేట్ ఏఈ తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసెలు దగ్ధం..

పంజగుట్ట, నవంబర్ 18 (ప్రభాతవార్త): జూబ్లీహిల్స్‌లోని గురుబ్రహ్మనగర్‌లో ఓ ఇంటిలో పవర్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. మంటలు పెద్దఎత్తున లేవడంతో చుట్టుపక్కల మూడు ఇళ్ళు పూర్తిగా దగ్ధం కావడంతో పాటు రెండు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.స్థానికులు పోలలీసులకు, అగ్నిపాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

-ట్రాఫిక్ అడిషినల్ కమిషనర్ విశ్వప్రసాద్

బేగంపేట నవంబరు 18,ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ,రోడ్డు ప్రమాదాలకు కారణం అవగాహనా రాహిత్యం అని ట్రాఫిక్ అడిషినల్ కమీషనర్ పి.విశ్వప్రసాద్ అన్నారు.సోమవారం టీటీఐ బేగంపేట ప్రాంగణంలో ట్రాఫిక్ ఉల్లంఘన దారులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో విశ్వప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని రోడ్డు ప్రమాదాలు మరియూ నివారణ అనే అంశంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం నేరం కాదని,అనుకోకుండా జరిగే ప్రమాదం అని అన్నారు.చాలా మందికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.రోడ్ మీద ఫుట్‌ఫాత్ లేనపుడు కుడి వైపున మాత్రమే నడవాలన్నారు.దాని వల్ల ఎదురు వచ్చే వాహనాలను గుర్తించి ప్రమాదాలను నివారించవచ్చన్నారు.మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదన్నారు.మద్యం సేవిస్తే ఆటో లేదా ఏదైనా ట్రాన్స్‌పోర్ట్ వాహనంలో వెళ్లాలని తెలియజేసారు.దాని వలన వారు మరియూ వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉంటారన్నారు.మద్యం మానివేయడం చాలా మంచిదని దాని వలన కుటుంబం మరియూ సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్

ట్రాఫిక్ ఉల్లంఘన దారలకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ అడిషినల్ కమీనర్ విశ్వప్రసాద్.

ద్వారా మాత్రమే కాకుండా అవగాహన కార్యక్రమాలు ద్వారా కూడా ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కల్పించారు.ప్రతి పౌరుడికి ట్రాఫిక్ నియమాలు తెలిసి ఉండాలన్నారు.దీని వల్ల రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చన్నారు.సర్టిఫికెట్లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో 250మంది ట్రాఫిక్ ఉల్లంఘనదారులు నార్త్‌జోన్ ఏసీపీ జి.శంకరరాజు,బేగంపేట ట్రాఫిక్ టీటీఐ ఇన్స్పెక్టర్ వి.రామ్ చందర్,బేగంపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాపయ్య,సిబ్బంది ఆయాన్,కృష్ణ,హీరో మోటార్స్ మేనేజర్ సాధిక్ సాగర్, సూపర్‌వైజర్ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల ఘటనపై ఒ.యూలో నిజ నిర్ధారణ కమిటీ సమావేశం

తార్నాక, నవంబరు 18 ప్రభాతవార్త:

లగచర్ల ఘటనపై ఒ.యూలో సోమవారం సాయంత్రం నిజ నిర్ధారణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. లగచర్ల ఫార్మా భూముల సేకరణలో గిరిజన రైతులపై పెట్టిన కేసులు, కలెక్టర్ పైనా దాడి, లంబాడి మహిళలపై పోలీసులు అసభ్యంగా ప్రవర్థించిన తీరుపై నిజనిర్ధారణ కమిటి ఈ నెల 20న దాడి జరిగిన గ్రామంలో పర్యటించనుందని సేలవాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజనిర్ధారణ కమిటీలో పౌర హక్కుల సంఘంతో పాటు అన్ని గిరిజన సంఘాలు జేఏసీగా ఏర్పాటు అయిన బృందం లచగర్ల గ్రామానికి వెళ్లనున్నట్లు చెప్పారు. మహావీర్ హాస్పిటల్ వద్ద అందరు సమావేశమై ప్రభుత్వ బృందానకి ఎలాంటి అటంకం లేకుండా వెళ్లనున్నట్లు చెప్పారు. బంజార బిడ్డలైన ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్, బాలునాయక్ తధితరులు ధాడిని ఖండించకపోవడం ధారుణమని ఎంతో బాదకల్గిస్తుందన్నారు. గిరిజనులకు అక్కడ 200 ఎకరాలు ఉంది,300 ఎకరాలే ఉందని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. గిరిజన భూములను లాక్కోవడం రాజ్యాంగ విరుద్దం అన్నారు. పోలీసులు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ.చంద్రునాయక్.. చిత్రంలో సంజీవ నాయక్ తధితరులు

గిరిజన మహిళలపై అసభ్యంగా ప్రవర్థించడాన్ని తాము తీవ్రంగా పరిగనిస్తున్నామని చెప్పారు. ఈ దాడిపట్ల ఖండించాల్సింది పోయి కొంత మంది ప్రభుత్వాన్ని సమర్థించే భజన కమిటీలుండటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఒ.యూ ప్రొ.చంద్రునాయక్, విధ్యార్థి సంఘాల నాయకులు శ్రీనునాయక్, నిరుద్యోగ జేఏసీ నాయకులు మోతిలాల్ నాయక్, ఒ.యూ ఈశ్వర్ లాల్ నాయక్, ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద గంజాయి బ్యాచ్ హల్ చల్..!

-నడిరోడ్డుపై కర్రలతో ఒకరిపై ఒకరు దాడి

-భయాందోళనకు గురైన వాహనదారులు

హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త

చార్మినార్ వద్ద నడిరోడ్డుపై గంజాయి బ్యాచ్ హంగామా సృష్టించారు. ఉదయం నడిరోడ్డుపై కర్రలతో ఒకరి పై ఒకరు దాడి చేసుకుంటూ హల్ చల్ చేశారు. ఒకరి నొకరు పట్టుకుని తూగుతూ.. కర్రెలతో దాడి చేసుకున్నారు. దీంతో వాహనదారులు గంజాయి బ్యాచ్ ను ఆపడానికి ప్రయత్నించినా వారిని కూడా నెట్టివేశారు. ఈ ఘటనతో అక్కడ భయాందోళన వాతావరణం నెలకొంది. నడిరోడ్డుపై ఇద్దరు వ్యక్తులు కట్టెలతో కొట్టుకోవడంతో వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురయ్యారు. నడిరోడ్డు పైనే దాడికి దిగడంతో వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గంటపాటు భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నడిరోడ్డుపై గంజాయి సేవించి ఇలా నానా రచ్చ చేయడం ఇది మొదటి సారి కాదని, ఇలా వీకెండ్ లో కూడా జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని వాపోయారు. శని, ఆదివారాలే అనుకుంటే ఇప్పుడు సోమవారం ఉదయం నుంచే గంజా బ్యాచ్ ఆగడాలకు హద్దులేకుండా పోయాయని మండిపడుతున్నారు. నడిరోడ్డు పై ఉన్నామనే భయం కూడా లేకుండా.. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న పట్టించుకోకుండా.. ఇలా ప్రవర్తిస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మద్యం సేవించి రోడ్లపై పోలీసు పిల్లల వీరంగం

-కేసులు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు

పంజగుట్ట, నవంబర్ 18 (ప్రభాతవార్త): అతిగా మద్యం సేవించడమే కాక ర్యాష్ డ్రైవింగ్ చేయడం, అడ్డువచ్చిన వారిని దుర్భాషలాడడం చేసిన యువకులపై బంజారాహిల్స్ పోలీసులు కేసులు నమోదు చేశారు. వివరాల ప్రకారం.యాచారంకు చెందిన గోవింద్ అనే ఆటో డ్రైవర్ తన ఆటోను శ్రీనగర్‌కాలనీలో ఓ మెడికల్ షాపుముందు నిలిపి షాపులోకి వెళ్ళాడు. బయటకు వచ్చి చూసేసరికి కొందరు యువకులు కారులో వచ్చి వెనుక నుండి వేగంగా ఢీకొట్టారు. ఆటోతో పాటు గోవింద్‌కు గాయాలవ్వగా అక్కడే పార్క్ చేసి ఉన్న మరో రెండు ఆటోలు, ఓ కారును కూడా ఢీకొనడంతో అవి కూడా స్వల్పంగా ధ్వంసమయ్యాయి. కారులోంచి ఐదుగురు యువకులు దిగి వాహనదారులపైనే తిరగబడ్డారు. వారు పూర్తిగా మద్యం మత్తులో ఉన్నారు. ఇదేమని అడిగిన స్థానికులపై తిరగబడి తాము పోలీసుల పిల్లలమని బెదిరించారు. జనాలు పెరగడంతో సంఘటనాస్థలం నుంచి మెల్లగా జారుకుని వెళ్ళిపోయారు. దీంతో బాధితులు ఈ విషయమై బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వీరిపై పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి,నవంబరు 18 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.....పాత కర్నూల్ రోడ్డులో సోమవారం తెల్లవారు జామున గుర్తు తెలియని ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు.అదే సమయంలో రహదారి మీదుగా వెళుతున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనదారుడు మృతి చెందాడు.మృతుడు వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదరాబాద్, నవంబర్ 18,ప్రభాతవార్త:

విద్యుత్ మరమ్మతుల్లో భాగంగామంగళవారం పలు ప్రాంతాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సైఫాబాద్ డివిజన్ -1 ఏడీఈ వినోద్‌కుమార్ ఓప్రకటనలో తెలిపారు. 11కెవి మెయింటనెన్స్,ఎబి స్విచ్చెస్, ట్రీ కటింట్ వర్క్స్, మరమ్మతు పనుల చేపట్టనున్నట్లు తెలిపారు. జెడ్పీ ఆఫీస్ సబ్‌స్టేషన్ పరిదిలో బంజారా అవెన్యూ 11కెవి ఫీడర్ పరిధిలోని సరస్వతి శిశుమందర్ ఎదురుగా, నవీన్ నగర్ ఏరియా, బంజారా అవెన్యూ గల్లీ, ఆనంద్‌నగర్ మజీద్ , హరీష్ మనిషన్ గల్లీ, కిష్టోఫర్‌స్కూల్, ఇంద్రలోక్ కాంప్లెక్స్‌ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నారు. అలాగే ఎర్రమంజిల్ పద్మావతి ఫీడర్ పరిధిలోగల భగత్‌సింగ్ స్టాచ్యూ, డిటిఆర్, పద్మావతినగర్, పోస్ట్ ఆఫీస్, మోర్ సూపర్‌మార్కెట్ లైన్, పద్మావతి నగర్ చమాన్, శివాజీ స్టాట్యూ ఏరియాల్లో మధ్యాహ్నం 2గంటలనుంచి సాయంత్రం 5గంటలవరకు అంతరాయం కొనసాగనుంది. అలాగే హైదర్‌గూడ కింగ్‌కోఠి పరిధిలోని కింగ్‌కోటి హాస్పిటల్, ఎస్.టి జోసఫ్ రోడ్, పార్థగేట్ ఏరియా, మ్యూజిక్ కాలేజీ ప్రాంతాల్లో

Main-III(MDK)F:Main-III(MDK)F.qxd 11/18/2024 8:31 AM Page 1

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు శివప్ప

కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ఇంటింటికి తీసుకెళ్దాం

సిద్దిపేట రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ఇంటింటికి తీసుకెళ్దామని సిద్దిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు నరకుల శివప్ప అన్నారు. మహారాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన పథకాలను ముమ్మరంగా ప్రచారం చేస్తున్నట్లు గోఖర్ అసెంబ్లీ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న శివప్ప తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మహారాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. సిఎం ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని తెలిపారు. మహారాష్ట్రలోని గోఖర్, నయగాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నక్కల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నట్లు తెలిపారు.

మైనంపల్లిని కలిసిన కాంగ్రెస్ నేతలు



మైనంపల్లి హన్మంతరావును మార్యద పూర్వంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, నవంబరు 18, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గంలో సీనియర్లు కష్టపడి పార్టీని మరింత పటిష్టం చేయడానికి సైనికుల్లా ముందుకు సాగాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు సూచించినట్లు ఆ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ జి.శ్రీనివాస్ అన్నారు. మైనంపల్లి హన్మంతరావును సోమవారం హైదారాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సమగ్ర కులగణనలో ప్రతిఒక్కరూ పాల్గొన విజయవంతం చేయాలని సూచించినట్లు తెలిపారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ కష్టపడలని తెలిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బట్టి సులోచనరామ్మోహన్, బట్టి సాయిమోహన్, అసీఫ్ తదితరులు ఉన్నారు.

అయిల్‌ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి

కొమురవెల్లి, నవంబరు 18, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్, తపాస్‌పల్లి గ్రామాలలో సోమవారం మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ, ఏఈవో రూప, అయిల్‌ఫాం ఫీల్డ్ ఆఫీసర్ కీర్తనతో కలిసి అయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పంట పొలాలలో వరికొయ్యలు కాల్చడం వల్ల కలిగే దుష్ప్రభవాలను, వరి కొయ్యలు భూమిలో కలియ దున్నడంపై రైతులకు అవగాహన కల్పించారు. అయిల్ ఫాం పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కోరారు.

108 కలశాలతో శివలింగానికి మహా జలాభిషేకం

శివలింగానికి మహా జలాభిషేకం చేయడానికి వెళుతున్న దృశ్యం

కౌడిపల్లి, నవంబరు 19 ప్రభాతవార్త : కౌడిపల్లి మేజర్ పంచాయతీకి చెందిన శేరితండా లోగల ఆదిలక్ష్మి ఆశ్రమ ఆరవ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఆశ్రమనివాసి శరణు గురు మహారాజు ఆధ్వర్యంలో కార్తిక మాసం పురస్కరించుకుని సోమవారం శివలింగానికి శ్రీఅభయ రామాలయం అర్చకులు ఫణింద్రశర్మ చేతుల మీదుగా ఉదయం 108 కలశాలకు మేదమంత్రాలతో మహాసంకల్ప కలశారాధన, రుద్రాభిషేకం, గంగహారతితో ఘనంగా మహా జాలభిషేకం నిర్వహించారు. ముందుగా కౌడిపల్లి లోని శ్రీ అభయ రామాలయంనుండి ఆశ్రమానికి మహిళలతో 108 నూతన కలశ్శాలతో శివ నామస్మరణ చేసుకుంటు పాదయాత్రతో శేరితండా వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లడంతో కౌడిపల్లిలో పెద్ద పండుగ వాతావారణం ఏర్పడింది. ఈ ఉత్సవాల్లో గిరి పుత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని కలశాలతో పవిత్ర గంగ జమున సరస్వతి, నర్మద, సరియు, గండకి తదితర మహా జీవనది జలాలను శివలింగానికి మహా జలాభిషేకం చేయడానికి 108 కలశాలతో ర్యాలీలో వెళ్లడం ద్వారా శేరి తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరూ శివ నామ స్మరణతో శివలింగాలకు పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివభక్తులు ప్రతాప్‌రెడ్డి, రమదేవి దంపతులు, రాందాసుపల్లి మాణిక్య శ్రీనివాస్ యాదవ్, ఒబలాషి రూప లింగంగౌడు, జగన్, డా. సత్యం, సంధ్యగల క్రిష్ణ, కౌడిపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యాపరస్థుల కుటుంబీకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాస వన భోజనాలు

సిద్దిపేట అర్బన్, నవంబరు 18, ప్రభాతవార్త: సిద్దిపేట అర్బన్ గ్రామాల్లో విద్యారణ్య అవాస విద్యాలయంలో సోమవారం కార్తీకమాస వన భోజనాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అవాస విద్యాలయ ప్రభంధ కారణి సభ్యులు, కమిటీ సభ్యులు, విద్యార్థులు, ఆచార్యులు, మాతాజీలు కలిసి ఉసిరిచెట్ల కింద భోజనాలు చేశారు. పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం, జిల్లా కార్యదర్శి సాంబశివరావు, ఉపాధ్యక్షులు బత్తుల నారాయణ, జిల్లా సహ కార్యదర్శి వీరారెడ్డి, పాఠశాల సహ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్‌క్లబ్ జోషి, ప్రధానచర్యులు, అచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

హుస్నాబాద్ టౌన్, నవంబరు 18, ప్రభాతవార్త : ఈనెల 21వ తేదీన ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో మత్స్యకారులందరూ పార్టీలకు అతీతంగా సంఘం గ్రామాల అధ్యక్షులు, కమిటీ సభ్యులను కలుపుకుని కుంకుమ పసుపు జెండా పండగను ఘనంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పెన్నబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పార్టీలకు ఎలాంటి సంబందం లేదని కుల బాందవులు

రైతులకు ధాన్యం డబ్బులు చెల్లింపులు షురూ

-జిల్లాలో వేగంగా కొనుగోలు ప్రక్రియ
-జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్

శ్రీ సాయి ఆగ్రో ఇండస్ట్రీట్ రైస్ మిల్లర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కౌడిపల్లి, నవంబరు 19, ప్రభాతవార్త: సన్నవడ్లకు క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ తో పాటు డబ్బులు చెల్లింపులు షురూ అని, రైతులు అధైర్యపడవద్దని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ధీమ వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని మహమ్మద్‌నగర్ గ్రామం సమీపంలోని శ్రీ సాయి ఆగ్రో ఇండస్ట్రీట్ రైస్ మిల్లరును, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సన్నవడ్లకు రైతులకు బోనస్ చెల్లింపు మొదలైందన్నారు. జిల్లా వ్యాప్తంగా 490 కోనుగోలు కేంద్రాలకుగాను ఇప్పటి వరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అందులో సన్న వడ్లకు గాను 1,280 క్వింటాళ్ల ధాన్యాన్ని శంకరంపేట ఆర్ మండలం గవ్వలపల్లి గ్రామం, శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామం, తూప్రాన్ పరిధిలో గుండ్రెడ్డి పల్లి గ్రామాలకు 6 లక్షల 40 వేల రూపాయల బోనస్ మంజూరు చేయడం జరిగినట్లు ఆయన గుర్తు చేశారు. ఏనాడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు తక్కువ కాలంలోనే చెల్లింపులు జరగడంతో రైతులు ఆనందపడుతున్నట్లు ఆయన తెలిపారు. మిల్లర్లు ధాన్యం కొనుగోలు ద్వారా రవాణా చేసిన ధాన్యనికి దిగుమతి చేసుకోని త్వరితగతిన చర్యలు చేపట్టాలనా న్నారు. మిల్లర్లలో నిలువ సామర్థ్యం ఎంత మేరకు ఉంటే అంత మేరకు ధాన్యం దిగుమతి చేసుకోని లారీలకు సహకరించాలని కలెక్టర్ హితువు పల్కినారు. రైతులు పండించిన ధాన్యనికి ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి మద్దతు ధరను చెల్లించడంతో పాటు రైతులకు ఆర్థిక బరోసా కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము పని చేస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా స్థాయి అధికారలు, మండల స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకుంటూ, కొనుగోలు పక్రియను వేగవంతంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తోపాటు రైస్ మిల్లర్ యజమానిక బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, మహమ్మద్ నగర్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, సొసైటీ సీఈఓ దుర్గయ్య గౌడు,

రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ

రైసుమిల్లులను అకస్మిక తనిఖీచేస్తున్న తూప్రాన్ డిఎస్పి వెంకట్‌రెడ్డి తదితరులు

నర్సాపూర్ నవంబరు 18. ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిధిలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అదేవిధంగా రైసుమిల్లులను సోమవారం తూప్రాన్ డిఎస్పి వెంకట్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెదక్ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు నర్సాపూర్ మండలంలోని రైసుమిల్లులను, ఐకెపి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు తరలించిన వరిని ఆరబెట్టిన అనంతరం తూకం వేయాలన్నారు. ఈ మేరకు తూకం చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఐకెపి కేంద్రాల నిర్వాహకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. అనంతరం నర్సాపూర్ మండలంలోని శివసాయి బాయిల్డ్ రైస్‌మిల్లును ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడే ఉన్న డిప్యూటీ తహసీల్దార్ ప్రణీత్ ఇంచార్జ్ రైస్‌మిల్ జూనియర్ అసిస్టెంట్ బి.రామరాజు సమక్షంలో, రైస్‌మిల్ యజమాని అశోక్‌తో పాటు రైసుమిల్లును తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైస్‌మిల్లుకు ఐకెపి కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం బస్తాల నిలువలను గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మిల్లు యజమానులు ధాన్యం పాడవకుండా తగు జాగ్రలు తీసుకోవాలని ఆయన సూచించారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాక ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని డిఎస్పి వెంకట్‌రెడ్డి సూచించారు. ఈ సమయంలో డిఎస్పి వెంకట్‌రెడ్డి వెంట నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ.లింగం, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

ఆలయాన్ని నిర్మించడం అభినందనీయం

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత



శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయాన్ని సందర్శించిన కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత

నర్సాపూర్ నవంబరు 18. ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వసుజాత అన్నారు. సోమవారం ఆమె జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తతో కలిసి నర్సాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులందరు కలిసికట్టుగా ఉండి నర్సాపూర్‌లో ఈ ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయమని అన్నారు. ఈ మేరకు పలు సలహాలను సూచనలు అందించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణానికి మొదటిసారిగా వచ్చిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ తొలి చైర్మన్ కాల్వ సుజాతను. పార్శి ప్రకాష్‌లను నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శి జొన్నవాడ మల్లేషంగుప్త, ఉపాద్యక్షులు సోలేటి చంద్రశేఖర్‌గుప్త, కోశాధికారి హరీష్‌గుప్త, నాయకులు వెంకటేశంగుప్త, కాశీగుప్త, మాణిక్యంగుప్త, విఠల్‌గుప్త, నవీన్‌గుప్త, వెంకన్నగుప్త, రాములుగుప్త, శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు.

రైతులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న సివిల్ సప్లై డిఎం హరికృష్ణ

కొల్చారం, నవంబరు 18 ప్రభాతవార్త: ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ పెట్టి వరి ధాన్యాన్ని క్లీన్ చేయడం ఎంతో అభినందనీయమని, సంయిగాపేట రైతులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, అలాగే మరో 15, 20 రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేస్తామని సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, డిఎస్ఓ సురేష్‌రెడ్డిలు అన్నారు. సోమవారం కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, డిఎస్ఓ సురేష్‌రెడ్డిలు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్యాడీ క్లీనర్స్‌ను ఉపయోగిస్తూ ధాన్యాన్ని శుభ్రంచేసే విధానం పట్ల రైతులను అభినందించారు. ప్రతి ఒక్కరూ సంగాయిపేట రైతులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్యాడీ క్లీనింగ్ యంత్రం యజమాని మాట్లాడుతూ రైతులకు ఈ యంత్రం ఎంతో ఉపయోగంగా ఉందని అన్నారు. అనంతరం కోనాపూర్ గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర రైస్‌మిల్లును సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, డిఎస్ఓ సురేష్‌రెడ్డిలు సందర్శించి పరిశీలించారు. రైస్‌మిల్లు యజమాని వెంకటేశంకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాకేంద్రం చైర్మన్ జితేందర్‌రెడ్డి, సిఈవో కుమార్, రంగంపేట సొసైటీ డైరెక్టర్ రమేష్, వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, నర్సింలు, రైతులు, గ్రామ ప్రజలు, రైతు సేవాకేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ కార్మికసంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

ఇబ్రహీంపట్నం, నవంబరు 18, ప్రభాతవార్త: ఆర్టీసీ కార్మిక సంఘాల పై ప్రభుత్వంపెట్టిన ఆంక్షలు తక్షణమేఎత్తివేసి, ప్రభుత్వం ఆర్టీసీ సంఘాలను గుర్తించి ఎన్నికలు నిర్వహించాలని సిఐటియూ మండల కన్వీ నర్ పోచమోని కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 డిసెంబర్ నుండి ఆర్టీసి కార్మిక సంఘాలపై ఆంక్షలను విధించి ఆర్టీసీలో సంఘాల ప్రమేయం లేకుండా చేసిందన్నారు. ప్రభుత్వంఆర్టీసీలో సంఘాలను గుర్తించి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్, ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి ట్రస్టులకు కార్మికసంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్‌ను నియమించాలని కోరారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు విధించి ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారే లేకుండా చేసి ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంగా నడపడం కోసమే గత ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందని విమర్శించారు. ఆర్టీసీ ఉద్యోగుల పట్ల డిపో మేనేజర్ నుండి పై స్థాయి అధికారుల వరకు తమ ఇష్టారాజ్యంగా పనిగంటలు, పనిభారాలు విపరీతంగా పెంచి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయినా ఇంత వరకు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్టీసీలో నెలకొన్న అనేక సమస్యలు వెంటనే పరిష్కారించాలని నేడు సిఐటియూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఆర్డీఓ రామూర్తి

భూ సేకరణకు రైతులు సహకరించాలి

హుస్నాబాద్ ఆర్‌డివో రామూర్తి

కోహెడ, నవంబరు 18, ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ కింద భూమి కోల్పోతున్న రైతులు భూ సేకరణకు సహకరించాలని హుస్నాబాద్ ఆర్డీఓ రామూర్తి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో చెంచెల్‌చెరువుపల్లి, వెంకటేశ్వరపల్లి, సోమవారంపల్లి, తీగలకుంటపల్లి, కాచపూర్ గ్రామాల్లో కెనాల్‌లో భూమి కోల్పోతున్న రైతులతో గ్రామ సభ నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వివరాలు స్వీకరించి పలు సూచనలు చేశారు. 14 కిలోమీటర్ల పొడవుతో 48 ఎకరాల 16 గుంటల భూమి అవసరం ఉందని భూమి సర్వేకు సహకరించాలన్నారు. బావులు, బోరుబావులు, చెట్లు తదితర వాటికి ప్రత్యేక పరిహారం అందిస్తామన్నారు. భూములు కోల్పోయే రైతులకు మార్కెట్‌రేటు విలువకు మూడింతలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కోహెడ మండలానికి కెనాల నిర్మాణ ద్వారా 12,490 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కోహెడ గ్రామానికి 3300 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రైతులు కాల్వ నిర్మాణానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎసిపి వాసాల సతీష్, ఈఈ రమేష్, ఇంచార్జి ఎంపిపో శోభ,తహశీల్దార్ సురేఖ, డీఈ రేష్మ, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, ఆర్ఐ సురేందర్, కార్యదర్శి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, బందేలా బాలకిషన్, వెంకటస్వామి, జగన్‌రెడ్డి, బీమ్‌రెడ్డి,మల్లారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ రూ. 6 వేలకు పెంచాలి

ఎన్‌పిఆర్‌డి ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్

సిద్దిపేట అర్బన్, నవంబరు 18, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయవేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్ నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని.. ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ 12 నెలలు కావస్తున్న పెన్షన్ మాత్రం పెంచడం లేదన్నారు. ప్రతి నెల సకాలంలో పెన్షన్ చెల్లించకపోవడంతో వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి ఇండియా నూతన జిల్లా అధ్యక్షులుగా జేరిపోతుల నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇంచార్జి అంజనేయులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాగమల్ల శ్రీనివాస్, గూడూరి దుర్గయ్య, కాత్యం బాలకృష్ణ, మేకల అండాలు, యాదగిరి, సైన్యం యాదగిరి, అనిల్, భాను, రెడ్డబోయిన బాలరాజు,మంకినీ లింగం, సాగర్, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మహా లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

హుస్నాబాద్ రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త : మండలంలోని పందిల్ల గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఓదెల శ్రీనివాస్ (కూకట్‌పల్లి సబ్ కోర్టు జడ్జి) స్నేహితుడు ఉప్పరపల్లి సంపత్(న్యాయవాది) ద్వార సోమవారం 5వేల 1రూపాయి విరాళంగా అందించగా, పందిల్ల గ్రామానికి చెందిన ఉప్పరపల్లి వెంకటయ్యగారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సంపత్,రాజవ్వ కళావళి,శ్రీలతలు రూ. 10,116 అందించినట్లు మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా విరాళం అందిచిన వారి కుటుంబ సభ్యులకు బగవంతుని ఆశీర్వాదం ఎప్పటికీ ఉండాలని వేడుకున్నారు.ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆలయ నిర్మాణం కోరకు సహకరించాలని అన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 18, ప్రభాత వార్త: పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ వరమని టి కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడకు చెందిన బాలగోని చిన్న నర్సింహులు గౌడ్‌కు మంజూరైన 60 వేల రూపాయల చెక్కును సోమవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత యేడాది కాలంగా ప్రజారక్షక పాలన అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర లీగల్ సెల్ సభ్యుడు పాలడుగు అమరేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు ఈ. కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు సగ్గు శ్రీనివాస్, ఈగ శ్రీశైలం ముదిరాజ్, బద్రి హేమంత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్ర రాజు, మున్సిపల్ యూత్ ఇంఛార్జీ బద్దం మల్లిఖార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

మన్నెగూడవద్ద బిజెపి నాయకులు అరెస్ట్

పూడూరు, నవంబరు 18, ప్రభాతవార్త: అక్రమ అరెస్టులు తగదని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి అన్నారు. సోమవారం లగచర్ల బాధితులను కలిసేందుకు వెళుతున్న ఎస్‌టి కమిషన్ సభ్యులు హుసేన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వెళుతూ తనతోపాటు జిల్లాపార్టీ నాయకులు గోవింద్‌నాయక్, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శిలు రాఘవేందర్, వెంకటయ్యలను మన్నెగూడ వద్ద అడ్డుకొని చెన్‌గోముల్ పోలీసులు అరెస్ట్‌చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

దైవచింతన అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జిల్లెడుచౌదరిగూడ, నవంబరు 18, (ప్రభాతవార్త): సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యేనవీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ నవనారసింహాస్వామి దేవాలయ శంకుస్థాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో దేవాలయాలు నిర్మాణం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.

దేవాలయాలు ఉండడం వల్లన ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందని తెలిపారు. భక్తి కలిగిన వారు ఇతరులకు హానిచేయరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బిసిసెల్ తాలుకా అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, రవి, యాదగిరి, నర్సింహులు, గోబ్రీనాయక్, మల్లేష్‌లు ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that My Client Viz., **SHAIK SHAHUL HAMEED S/o Shaik Ahmed Basha,** aged about 58 Years, Occ. Private Employee, Resident of House No. 8-2-334/5, Road No.5, Banjara Hills, Hyderabad-500 034, Telangana State., is the GPA Holder of MOHAMMED ABDUL MOHEETH S/o Mr. Syed Azam Sharief. Date of Birth 16-09-1962, aged about 62 years. Occupation: Business, Residing at House No.8-2-334/5, Road No.5. Banjara Hills, Hyderabad, Telangana State, Presently residing at 3800, Spyglass Cove, Round R

Main-IV(MDK)-NOV 18:Main-IV(MDK)-NOV 18.qxd 11/18/2024 7:05 AM Page 1

ట్రాన్స్‌కో స్టాండింగ్ న్యాయవాదిగా శ్రీధర్‌రెడ్డి

జహీరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ట్రాన్స్‌కో స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి సోదరుడు ఎన్.శ్రీధర్‌రెడ్డిని రాష్ట్రప్రభుత్వం సోమవారం నియమించింది. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బోర్డు తరపున హైకోర్టులో శ్రీధర్‌రెడ్డి వాదించనున్నారు.

కార్తీక దీపోత్సవ కరపత్ర ఆవిష్కరణ

రామచంద్రాపుం, నవంబరు 18, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి కాలనీలోని తన నివాస గృహంలో సోమవారం కార్తీకోత్సవ కార్యక్రమ కరపత్రాన్ని భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం భారతీనగర్ డివిజన్ ఎల్ఐజి కాలనీలో కమ్యూనిటీ హాల్‌లో నవంబరు 29, 30, డిసెంబరు 1వ తేదీలలో కార్తీకోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించనన్నట్లు ప్రకటించారు. కార్తీకోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆదర్శ్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో లోకేష్ పంతులు, ముఖేష్ స్వామి, రవి రాజు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రేశ్వరుడికి కార్తీకమాసం పూజలు

రాయికోడ్, నవంబరు 18, ప్రభాతవార్త: కార్తీకమాసం సోమవారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన రాయికోడ్‌లో భద్రకాళీమాత సమేత శ్రీ వీరభద్రేశ్వరస్వామి ఆలయం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి గ్రామస్థులతో పాటు మునిపల్లి, న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న నూతన వధూవరులు బగిలి అర్చన, శివకుమార్‌లు ఆలయ అర్చకులు బసవరాజుస్వామి మంత్రపఠనంతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ అధికారి కృష్ణ తన సిబ్బందితో తగు ఏర్పాట్లు చేశారు.

జాతీయ రహదారిపై ధాన్యం పరిశీలన

జాతీయ రహదారిపై ధాన్యాన్ని పరిశీస్లున్న ఆర్‌డిఓ పాండు

చౌటకూరు, నవంబరు 18, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరును సోమవారం ఆర్‌డిఓ పాండు సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ పాండు మాట్లాడుతూ జాతీయ రహదారిపై ధాన్యాన్ని ఆరబెట్టకూడదని రైతులకు సూచించారు. డిసిఎంఎస్ వరి కొనుగోలు నిర్వాహకులతో ఆర్డీఓ మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఆరబెట్టిన ధాన్యాన్ని త్వరితగతిన తొలగించాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించినా పట్టించుకోవడం లేదని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కిరణ్ ఆర్‌డిఓ దృష్టికి తీసుకుపోగా, త్వరగా ధాన్యాన్ని రోడ్డుపై నుంచి తీసేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ మన్నే కిరణ్, ఆర్ఐ రాజు, రైతులు ఉన్నారు.

20న చలో లగచర్ల

వుల్‌కల్, నవంబరు 18, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగిచర్ల రోటిబండ తండా, పులిచర్ల తండా, గడ్డమీది తండా, ఈదులకుంట తండా, మైసమ్మగడ్డ తండాల గిరిజన రైతులకు అండగా ఉంటూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరామర్శించేందుకు ఈ నెల 20న ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో చలో లగచర్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గిరిజన విద్యార్థి సంఘం అందోల్ నియోజకవర్గ అధ్యక్షులు దినేష్‌నాయక్ తెలిపారు. అందోల్ నియోజకవర్గంలోని ఆయా తండాల నుంచి సంఘం కమిటీల బాధ్యులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఎస్‌టి రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని దినేష్ డిమాండ్ చేశారు.

విద్యార్థుల రవాణాకు ఆటో

విద్యార్థులకు ఆటో సదుపాయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, నవంబరు 18 ప్రభాతవార్త: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సిజిఆర్ ట్రస్టు చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు సొంత నిధులతో ఉచిత ఆటో రవాణా సౌకర్యాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలతో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుల కొరకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం ఉంటుందని అన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామప్రజల విజ్ఞప్తి మేరకు తన సొంతనిధులతో ప్రతి నెల సుమారు 20 వేల రూపాయల ఖర్చుతో ఈ రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. మంబాపూర్ గ్రామంలో సుమారు 48 మంది విద్యార్థులపై చదువుల నిమిత్తం గుమ్మడిదల కేంద్రానికి వెళ్లవలసి వస్తుందని, వారి కష్టాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. రాబోవు సంవత్సరాలలో కూడా ఇదేవిధంగా విద్యార్థులకు సౌకర్యం కల్పిస్తానని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ రాజకీయాలకు అతీతంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైద్యానికి ఆర్థికసాయం చేసిన చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి..

గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో అనివార్య కారణాల వల్ల ఆరోగ్యం క్షీణించి రెండు నెలలుగా హాస్పిటల్‌లో వైద్యం చేయించుకొని ఇటీవలే ఇంటికి వచ్చిన నీరుడి పెంటయ్య గృహానికి సోమవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి వెళ్లి పరామర్శించి బాగోగులు తెలుసుకొని త్వరలో కోలుకోవాలని ఆకాక్షించారు. అనంతరం వైద్య ఖర్చు నిమిత్తం తనవంతు ఆర్థికసాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యం చేయించుకుంటూ, గుండెధైర్యాన్ని కోల్పోకుండా కుటుంబ సభ్యులందరూ ధైర్యంతో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మంబాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రకాష్, నాయకులు చిమ్ముల దేవేందర్‌రెడ్డి, దయానంద్, నల్లపల్లి శ్రీనివాస్, సూర్యనారాయణ, భాస్కర్, గౌండ్ల భాస్కర్‌గౌడ్, మంగలి సత్యనారాయణ, లక్ష్మణ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల పాలకవర్గ ఏర్పాటుకు నోటిఫికేషన్

పాపన్నపేట, నవంబరు 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పాలక వర్గం ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 20 రోజుల లోగా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

సహాయ కార్మిక కార్యాలయానికి ప్రతి రోజూ సెలవే..

మధ్యాహ్నం 11.30 వరకు తెరచుకోని కార్మికశాఖ కార్యాలయం

విధుల పట్ల నిర్లక్ష్యం మధ్యాహ్నం అవుతున్నా తెరచుకోని కార్యాలయం అధికారుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

నారాయణఖేడ్, నవంబరు 18, ప్రభాతవార్త: నారాయణఖేడ్ పట్టణంలోగల కార్మికశాఖ కార్యాలయానికి సుస్తిపట్టింది. ప్రభుత్వం ఎన్నోలక్షలు ఖర్చుచేసి భవనాలు, ఉద్యోగులకు నియమిస్తే నారాయణఖేడ్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు వారానికి ఒకటి లేదా రెండుసార్లు వచ్చి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లా అధికారులు కూడా వీరి గురించి పట్టించుకోవడం లేదని ఈ ప్రాంత ప్రజలు తమ ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఏడు మండలాలు ఉండగా అందులో నారాయణఖేడ్, మనూరు, కంగ్టి, నాగల్‌గిద్ద, సిర్గాపూర్, కల్హేర్, నిజాంపేటలకు చెందిన మండలాలు ఉన్నాయి. నారాయణఖేడ్ సహాయ కార్మిక కార్యాలయంలో సోమవారం ఉదయం 11.30 అయినా, కార్యాలయం తాళం తీయలేదు. ఉదయం 10గంటల వరకు కార్యాలయానికి పనుల నిమిత్తం కొందరు కార్యాలయానికి వచ్చి పడిగాపులుపడ్డారు. లేబర్‌కార్డుల కొరకు, ఇతరకార్మిక పనుల కొరకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. నారాయణఖేడ్ కార్యాలయంలో మొత్తం అటెండర్‌తో సహా ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఒకరు సంగారెడ్డి నుంచి వస్తూ ఒకరు కార్యాలయం పనులమీద సంగారెడ్డి, హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి పనుల నిమిత్తం వెళుతుంటారు. ఉదయం 12గంటల వరకు రోజూ కార్యాలయం తెరుచుకోవడం లేదు. నారాయణఖేడ్ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధింత ఉన్నతాధికారుల తనిఖీలు లేకపోవడంతో సిబ్బంది నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఉదయం పదిగంటలకు తెరిచే కార్యాలయం రోజూ ఎప్పుడు తెరిచి ఉంటుందో, ఎప్పుడు తాళం పడుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నిజరిగినా ఉన్నతాధికారులు తనిఖీలు చేయకపోవడం ఏమిటని స్థానికప్రజలు చర్చించుకుంటున్నారు. దీనిపై రవీందర్‌రెడ్డి డిప్యూటి కమిషనర్, సంగారెడ్డి మాట్లాడుతూ, మధ్యాహ్నం వరకు తెరచుకోకపోవడం ఏమిటన్నారు. ఇకపై ఇలా జరగకుండా సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు.

మాజీ మంత్రిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

మాజీ మంత్రి హరీష్‌రావుతో మాణిక్యం యాదవ్, ఆదర్శ్‌రెడ్డి

అమీన్‌పూర్, నవంబరు 18 ప్రభాతవార్త: మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును మర్యాదపూర్వకంగా తననివాసంలో కలిసిన అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు ఐలాపురం మాణిక్యం యాదవ్, సీనియర్ నాయకుడు ఆదర్శ్‌రెడ్డిలు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్తకు, నాయకులకు ఏ కష్టం వచ్చినా, తాను అండగా ఉంటానని, అధైర్య పడకుండా పార్టీ బలోపేతానికి కృషిచేయాలని తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీకి మంచిరోజులు వస్తాయని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని మాణిక్యం యాదవ్ తెలిపారు.

ఖాజాపూర్‌లో దొంగల హల్‌చల్

చిన్నశంకరంపేట, నవంబరు 18, ప్రభాతవార్త: మండల పరిధి ఖాజాపూర్ లోని ప్రాథమికోన్నత పాఠశాలలో దొంగలు హల్‌చల్ చేశారు. పాఠశాల తాళం పగులగొట్టి వస్తువులను దొంగలించడానికి ప్రయత్నించిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం.. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు శనివారం సాయంత్రం ఉపాధ్యాయులు తాళంవేసి వెళ్లగా, సోమవారం ఉదయం పాఠశాలను తెరవడానికి వెళ్లిన ఉపాధ్యాయులు ఆఫీస్ తాళం పగలకొట్టి ఉండటాన్ని గమనించారు. లోపలికి వెళ్లి చూడగా ఎలాంటి వస్తువులను దొంగలించలేదని గమనించారు. సమయానికి ఎవరైనా వచ్చి ఉండొచ్చని, అందుకే దొంగలు అక్కడి నుంచి వెళ్లిపోయారని ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇదే నెల 7వ తేదీన గ్రామంలో ఎపిజివిబి మినీ బ్యాంకు సిఎస్సి కేంద్రంలో, రెండిళ్ళలో వరుసగా దొంగతనాలు జరిగాయి. పది రోజులు కూడా గడవక ముందే పాఠశాల తాళం పగులకొట్టి ఉండటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్ నవంబరు 18. ప్రభాతవార్త: నర్సాపూర్ నియోజకవర్గంలోని పలుగ్రామాలకు చెందిన లబ్దిదారులకు సోమవారం నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. కౌడిపల్లి మండలానికి చెందిన లబ్దిదారుడు ఎం.ప్రవీణ్‌కు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 49వేల 500ల చెక్కును, నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి.చంద్రకళకు మంజూరైన 19వేల 500ల చెక్కును, కౌడిపల్లి మండలానికి చెందిన లబ్దిదారుడు నరేశ్‌గౌడ్‌కు మంజూరైన 10వేల 500ల చెక్కును, నర్సాపూర్ పట్టణంలోని జగన్నాథరావు కాలనీకి చెందిన లబ్దిదారుడు భర్త నర్సింలుకు మంజూరైన 27వేల రూపాయిల చెక్కును ఎమ్మెల్యే సునీతారెడ్డి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డితో పాటు మున్సిపల్ వైస్‌చైర్మన్ నహీముద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, బిఆర్ఎస్ నాయకులు షేక్ హుస్సేన్, రింగుల ప్రసాద్, తొంట వినయ్, జగపతి, మాజీ సర్పంచ్ ఉమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారంలో..

కొల్చారం, నవంబర్ 18 ప్రభాతవార్త: సిఎంఆర్ఎఫ్ పథకం ఆరోగ్య సంజీవని వంటిదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అందించారు. రంగంపేట గ్రామానికిచెందిన ఊరడి లక్ష్మణ్‌కు రూ. 15,800, గోకని నరసమ్మకు రూ.12,500, తలారి నర్సమ్మకు రూ. 15,500 విలువచేసే చెక్కులను అందించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ రమేష్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్‌రావు, మాజీ వార్డ్ మెంబర్ చిట్కుల సురేష్, సొసైటీ డైరెక్టర్ సోమ నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువతను పొగాకురహితంగా మార్చుదాం

-పొగాకు జిల్లా నియంత్రణ సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి

పొగాకువాడకం ద్వారా కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమీన్‌పూర్, నవంబరు 18 ప్రభాతవార్త: యువతను పొగాకు వాడకానికి దూరంగా ఉంచడం, పొగాకురహిత గ్రామాలను తీర్చిదిద్దడం, పొగాకురహిత విద్యాసంస్థలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. సోమవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీ, మల్లారెడ్డినగర్ కాలనీ పరిసర ప్రాంతాలలో పొగాకు నియంత్రణపై ర్యాలీ నిర్వహించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. బీరంగూడ కమాన్, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో, మార్కెట్‌నందు పొగాకు వాడకం ద్వారా కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. పలు విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజుల్లో ముఖ్యంగా యువత పొగాకును విచ్చలవిడిగా వాడుతున్నారని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం 60 రోజులు టుబాకో-ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నేటి యువత పొగాకు సంబంధించిన బీడీ, సిగరెట్, జరదా, గుట్కా, పాన్ మసాలాలు సేవించి చిన్నవయసులోనే వివిధరకాల క్యాన్సర్, గుండెజబ్బులు, ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడుతున్నారని, బహిరంగ ప్రదేశంలో పొగాకు తాగినప్పుడు వారు పీల్చిన పొగను ఇతరులు పీల్చడం ద్వారా ఇతరులు కూడా వ్యాధులబారిన పడుతున్నారని తెలిపారు. మానవశరీరం నికోటిన్‌కు అలవాటు పడి తర్వాత వ్యసనానికి గురై జీవితంలో ఎన్నో ఇబ్బందులు పడటం వలన అకాలమరణాలు సంభవిస్తున్నాయని ఆరోగ్యశాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ముఖ్యంగా టెలి మానస్ 14416 ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్‌సిడి క్లీనింగ్ నందు బిపి, షుగర్, క్యాన్సర్‌లకు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించి వారికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పొగాకు ఉత్పత్తులను బహిరంగ ప్రదేశంలో సేవించినచో జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షుడిని సన్మానించిన చైర్మన్



టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి మొదటి మారు పార్టీ నాయకులతో నిర్వహించే సమావేవానికి వచ్చిన టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను సోమవారం రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎస్.ఉజ్వల్‌రెడ్డితో కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

పంచాయితీలో నిధులు ఖాళీ

-అప్పులు చేసిన పంచాయితీ కార్యదర్శులు

చౌటకూరు, నవంబరు 18, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలో ప్రత్యేక అధికారులతో పాలన సాగుతోంది. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయితీ కార్యదర్శులు గ్రామపాలన నడుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన మొక్కుబడిగా సాగుతోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉమ్మడి పుల్‌కల్ మండలంలో 34 గ్రామ పంచాయితీలు ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గ్రామాల బాగోగులు చూసుకునే బాధ్యత పంచాయితీ కార్యదర్శులపై పడటంతో ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోతుండటంతో కార్యదర్శులు అప్పులుచేసి గ్రామప్రజల కనీససౌకర్యాలు తీరుస్తున్నారు. ఇటీవల పంచాయితీ కార్యదర్శులు బదిలీ కావడంతో గ్రామంలో అప్పులుచేసి పెట్టిన ఖర్చులు ఎలా రాబట్టుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్లాడుతున్నారు.

చౌటకూరు గ్రామ పంచాయితీ కార్యాలయం దృశ్యం

-మూడు ఖాతాలు ఖాళీ...

ఆస్తి పన్నుల కింద వసూలయిన నిధులతో చేస్తున్న ఖర్చులకు నాలుగింతలు గ్రామంలో ఖర్చు చేయాల్సి వస్తుంది. రాష్ట్రప్రభుత్వం ఎలాంటి నిధులను మంజూరు చేయకపోతుండటంతో పంచాయితీలు నిధులకొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేందుకు పంచాయితీ కార్యదర్శుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పంచాయితీలకు మంజూరు చేయాల్సిన నిధులను మంజూరుచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన చంద్రశేఖర్‌రెడ్డి

నిజాంపేట్, నవంబరు 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని మర్డ్ గ్రామానికి చెందిన జగితే నర్సింలు అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స అందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ చెక్కును డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి, మాలదొడి తుకారాం, సాయిలు, ఈశ్వరప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఏసప్పకు మాజీ ఎమ్మెల్యే నివాళి

సిర్గాపూర్, నవంబరు 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని చీమల్‌పాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఏశప్ప మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి చీమల్‌పాడ్‌కు చేరుకుని ఏసప్ప భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, నాయకులు బసవరాజ్ పాటిల్, కుమార్, రాజు, సురేందర్ తదితరులు ఉన్నారు.

బంజారా నాయకుల ముందస్తు అరెస్టు

బంజారా నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన దృశ్యం

పాపన్నపేట, నవంబరు 18, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి గిరిజనులు తరలివెళ్లకుండా పోలీసులు సోమవారం బంజారా నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పూల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీ కోసం భూముల విషయంలో బంజారాలను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. అమాయకులపై నమోదుచేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. బంజారాలను ఇబ్బందులకు గురిచేసిన వారిపై అట్రాసిటి కేసులు నమోదుచేయాలని పూల్ సింగ్ నాయక్, నాయకులు విఠల్, అమృ, ఫీర్యా, రాజు, తుకారాంలు డిమాండ్‌చేశారు.

ఆలయంలో బోరు బావి త్రవ్వకం

కొల్చారం, నవంబరు 18 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తుందని, అందులో భాగంగా కాళికామాత ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం బోరుబావి త్రవ్వకాన్ని ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండల సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, గంగసాని మహేశ్వర్ రెడ్డి, ఆశన్నగారి శ్రీశైలంలు అన్నారు. సోమవారం కొల్చారం గ్రామంలోని ప్రసిద్ధ కాళికామాత ఆలయంలో మండల పరిషత్ జనరల్ నిధుల ద్వారా బోరుబావి త్రవ్వకాన్ని కాంగ్రెస్ నేతలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్, మహేశ్వర్‌రెడ్డి, శ్రీశైలంలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల, అన్ని మతాల వారికి సముచిత స్థానం ఇస్తూ అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అలాగే బోరులో నుంచి పుష్కలంగా నీరు రావడంతో విశ్వబ్రాహ్మణులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చౌరిగారి నర్సింలు, ప్రభాకర్ చారి, పాండురంగ చారి, శేఖరయ్య చారి, దశరథం చారి, వీరస్వామి చారి, రంజిత్ చారి, ఎల్లయ్య చారి, సిద్ధి రాములు, విశ్వబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షాకేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ మహేందర్

నర్సాపూర్ నవంబర్ 18. ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ మహెందర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఈ కళాశాలలో నిర్వహిస్తున్న మూడు పరీక్షా కేంద్రాలను ఆయన సవందర్శించి